

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 1 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 18


# తగ్గేదేలే



## మున్సిపల్ పోరులో విందుల జోరు

ఓటర్ల ను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు

రసవత్తరంగా మున్సిపల్ ఎన్నికలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 31, మేజర్ న్యూస్, మున్సిపల్ ఎన్నికలు రసవత్తర స్థాయికి చేరుకున్నాయి. నామినేషన్ల పర్వం ముగియండ తో పోలింగ్ కు కేవలం పది రోజులే ఉండడంతో మున్సిపల్ ప్రచారం ఊపందుకుంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్ల ను మచ్చిక చేసుకునేందుకు ఇంటింట ప్రచారాలు చేస్తూ ప్రచారాలను ఉధృతం చేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ల ను మచ్చిక చేసుకునేందుకు పలు పార్టీలు మిగతా 2లో..



# నరక ప్రయాణం

## మేడారం ప్రయాణీకుల అరిగోస

గంటల తరబడి ట్రాఫిక్ లో

అడుగడుగునా ట్రాఫిక్ జామ్

తీవ్ర ఇబ్బందులు పడిన షుగర్, బిపి పెషెంట్స్, చిన్నారులు

కనీసం తాగడానికి నీళ్లు లేక తినడానికి తిండి లేక అవస్థలు

మేడారం నుండి హనుమకొండ 9 గంటల ప్రయాణం

విఐపిల మొప్పుకోసం లక్షలాది భక్తుల ఇబ్బందులు!

మేడారం , జనవరి 31, మేజర్ న్యూస్, మేడారం మహా జాతర లో అమ్మ వార్ల ను దర్శనం చేసుకోవడానికి వచ్చిన భక్తులకు ప్రయాణం నరక ప్రయాణంగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్భాటంగా చేసిన ప్రకటనలు క్షేత్ర స్థాయిలో నీటి మూటలుగానే మిగతా 3లో..

## సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో మేడారం మహా జాతర విజయవంతం

మంత్రి సీతక్క

2 లో



## మేడారం జాతర నిర్వహణలో సర్కారు ఘోర వైఫల్యం

రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి

రీల్స్ కే పరిమితమైన పోలీసులు, మంత్రి

కేవలం అధికార పార్టీ ముఖ్యులు, విఐపిల కోసమే పనిచేస్తున్న అధికారులు, పోలీసులు



6 లో

# గెలుపు గుర్రాలకే టికెట్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, జనవరి 31,మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపాలిటీ ఎన్నికల్లో సర్వే ప్రకారం గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర సమాచార,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటి ఎన్నికల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిగతా 2లో..

## జనం నుంచి వనం లోకి తరలిన

# వన దేవతలు




2 లో

## తిరుగు ప్రయాణం అవుతున్న భక్తులు

మూడు రోజులపాటు జరిగిన మహా జాతర

6 లో



# తగ్గేదేలే...

మొదటి పేజీ తరువాయి..

చేసిన పాచికలు, ప్రలోభాలు మున్సిపల్ ఎన్నికల్లోనూ కనిపిస్తున్నాయి. ఎంతైనా సరే అనే రీతిలో పోటీ దారులు ఖర్చుకు వెనుకాడం లేదు. డబ్బులు లేకున్నా మిత్రులు, బంధువులు సర్దడమో లేదా అప్పు తెచ్చేందుకు సైతం వెనుకాడడం లేదని సమాచారం. ఖర్చుల కోసం కొందరు అభ్యర్థులు ఆస్తులు తెలిసిన వారి వద్ద తాకట్టు పెట్టి లక్షల్లో అప్పు తెచ్చుకున్నారు. నెల నుండి ఆరు నెలల గడువుతో చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మరి కొందరు పోలింగ్ నాటికి డబ్బు కోసం ఆస్తులు అప్పుకున్నారని ప్రచారం జరుగుతుంది. అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా పట్టుదలతో అభ్యర్థులు ఉన్నారు.

### ఓటర్ల ను మచ్చిక చేసుకునే పనిలో ...

ఓటర్ల ను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు దృష్టి సారించారు. కుల పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. విందులతో దావత్ లు చేస్తున్నారు. కొందరు అభ్యర్థులు ఏకంగా ప్రత్యేకంగా కిచెన్ లు ఏర్పాటు చేసి ఫుల్ గా విందులిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దావత్ లకు వ్యవసాయ క్షేత్రాలు, రహస్య ప్రదేశాలను ఎంచుకొని మద్దతు దారులను చేజారి పోకుండా జాగ్రత్త పడుతున్నారు. కొందరైతే ఓటుకు ఇంతని లెక్కలేసి పోలింగ్ కు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. గెలవాలనే పట్టుదలతో పోటీ దారులు డబ్బు ఖర్చునకు వెనుకాడడం లేదని తెలుస్తుంది.

### రసవత్తరంగా ఎన్నికలు...

మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల ను ప్రలోభపెట్టడానికి గట్టి పోటీ ఉండి ప్రత్యేర్థులు బలంగా ఉన్న చోట్ల డబ్బు పంపిణి కి వెనుకాడవద్దని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కౌన్సిలర్ పరిధి చిన్నదిగా ఉండడంతో పోలింగ్ కు ఒకటి రెండు రోజుల ముందుగా గాని లేదా పోలింగ్ రోజు గాని డబ్బులు పంపిణీ చేస్తే ప్రయోజనం ఉంటుందని ప్రణాళికతో సాగుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికలు ఖరీదు గా మారుతున్నాయి.

# గెలుపు గుర్రాలకే టికెట్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మొదటి పేజీ తరువాయి..

స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావే శంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల గురించి స్టేషన్ ఘనపూర్ గురించి తాను ఆలోచించాల్సిన అవసరం లేదని పెద్దన్న కడియం శ్రీహరి ఉన్నారని అన్నారు.ఈ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 11 న జరిగే ఎన్నికల్లో భాగంగా చేసిన సర్వే రిపోర్ట్ వచ్చిన తరువాత మెరుగైన ఫలితాలు వచ్చిన వారికీ, ప్రజల అభిమానం ఉన్నవారికి మాత్రమే టికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఫిబ్రవరి 2 న మధ్యాహ్నానం వరకు వచ్చిన అభ్యర్థుల లిస్ట్ ప్రకారం బీ ఫామ్ ఇస్తామన్నారు.ఒకటి,అర మిస్ అయినా కూడా కార్యకర్తలు వందకు వంద శాతం గెలుపు కొరకు కృషి చేయాలనీ అన్నారు.పెద్దలు కడియం శ్రీహరి కింద తాము బచ్చేగాళ్లమనిఅయన సూచనలుప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఇక్కడ తాను చేయాల్సిన పని ఏమిలేదని చుట్టపు చూపుగా ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు.ఏది ఏమైనా గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు, మార్కెట్ వైస్ ఛైర్మెన్ నూకల ఐలయ్య, మండలాధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్, కోళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## జనం నుంచి వనం లోకి తరలిన

# వన దేవతలు





తాడ్వాయి జనవరి 31మేజర్ న్యూస్ సూర్య: ఆదివాసీలు ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజుల మహా జాతర ఈనెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా వివిధ గ్రామాల నుంచి మేడారం చేరుకున్న వనదేవతలు నాలుగు రోజులపాటు మేడారం గద్దెలపై కొలువై ఉండి భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం రాత్రి 7.55 గంటలకు వన దేవతలైన సమ్మక్క తల్లి చిలకల గుట్టకు,సారలమ్మ కన్నెపల్లి, పగిడిద్దరాజు మహబూ బాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగోండ్ల కామారం, గోవిందరా జులు ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామాలకు తరలి వెళ్లారు. నాలుగు రోజులపాటు వన దేవతలను ఆరాధిస్తూ ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు.శనివారం రాత్రి రాష్ట్ర మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ ,ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అమ్మవార్లకు వీడుకోలు పలికారు.ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ములుగు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అమ్మవార్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా దేవతల పూజారులు,దేవాదాయ శాఖ అధికారులు,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో

# మేడారం మహా జాతర విజయవంతం

మేడారం, జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన ముఖ్యమైన విజయంగా మంత్రి పేర్కొన్నారు. తల్లుల వన ప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతర నిర్వహణకు ముందే రూపొందించిన సమగ్ర ప్రణాళికలు, స్పష్టమైన వ్యూహాలు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఫలించాయని తెలిపారు. రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఎక్కడా అంతరాయం లేకుండా సాగిందని చెప్పారు. ఈ ఏడాది జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలను మరింత సౌకర్యవంతంగా, శోభాయమానంగా తీర్చిదిద్దడం వల్ల భక్తులకు మెరుగైన అనుభూతి లభించిందని తెలిపారు. గద్దెల పరిసరాల్లో విస్తరణ, పాదచారులకు సౌకర్యవంతమైన మార్గాలు, శాశ్వత మౌలిక వసతులు జాతర ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు.ఈ అభివృద్ధి పనుల కారణంగా మేడారం మహాజాతరకు మరింత శోభ చేకూరిందని, సంప్రదాయం ఆధునిక సదుపాయాలు సమన్వయమై భక్తుల మనసును ఆకట్టుకున్నాయని మంత్రి తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చేపట్టిన ఈ పనులు మేడారం చారిత్రక ప్రాధాన్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ మహాజాతరను విజయవంతం చేయడంలో అహర్నిశలు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. గుడి అభివృద్ధి పనులు ప్రారంభమైన నాటి నుండి కొన్ని శక్తులు పనికట్టుకుని దుష్ప్రచారం చేశాయని, జాతర సందర్భంగా కూడా సోషల్ మీడియా వేదికగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశాయని, వారి ప్రచారాన్ని తిప్పి కొట్టీ తల్లుల సేవలో భక్తులు తరించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన వంద రోజుల్లోనే మేడారం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. మేడారం చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. మేడారం అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన మంత్రివర్గ సహచరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహనం, సహకారం వల్లే మేడారం జాతర ఇంత ఘనంగా విజయవంతమైందని పేర్కొంటూ, సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖ సంతోషాలు, సమృద్ధి కలగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# అద్భుత శిల్ప సంపద కోట గుళ్ళు దేవాలయం

### శిల్ప సంపదను భావితరాలకు అందించాలి
### జిల్లా జడ్జి రమేష్ బాబు, అడిషనల్
### జూనియర్ సివిల్ జడ్జి అఖిల

గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : అద్భుత శిల్ప సంపద కోట గుళ్ళు దేవాలయమని ఆలయ శిల్ప సంపదను భావితరాలకు అందించాలని భూపాలపల్లిజిల్లా జడ్జి రమేష్ బాబు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గంగినేని అఖిల లు అన్నారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. శనివారం శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్జిలు వారి కుటుంబ సభ్యులతో కలిసి గణపతి, నందీశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించి గణపేశ్వరునికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం జడ్జిల ను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట జడ్జి అఖిల తల్లిదండ్రులు గంగినేని పద్మావతి శ్రీనివాసరావు దంపతులు ఉన్నారు. జిల్లా జడ్జి రమేష్ బాబు గోశాల గోమాతలకు రూ 10 వేలతో దానా బస్తాలను



అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన జడ్జి కుటుంబ సభ్యులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.







## స్వర్గ రథం మరమ్మత్తుకు
## రూ.50వేలు ఆర్థికసాయం


గీసుగొండ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శాయంపేట(హ) గ్రామంలో గత కొన్ని రోజులుగా నిరూపయోగంగా ఉన్న స్వర్గరథం మరమ్మతు కోసం రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సముద్రాల యాకస్వామి (స్టేషన్)రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ గాలి యాకయ్యకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఊరు గొండ అనిత మురళి,గ్రామ పార్టీ అధ్యక్షులు జూల రమేష్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## శాల్వాతో సత్కరించిన
## వి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య



వెంకటాపురం నూగూరు జనవరి 31 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ రమ్య వాజేడు మండలం ధర్మవరం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టినా సుమతి మొదటిసారి వెంకటాపురం వచ్చిన సందర్భంగా చాలువతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## శ్రావణి లాంటి యువతే
## గ్రామానికి సమాజానికి నిజమైన ఆదర్శం
### ఆమె భవిష్యత్తు మరింత వెలుగుమయం కావాలి
### శ్రావణి అభినందించిన కాళేశ్వరం గ్రామస్తులు



కాళేశ్వరం జనవరి 31 మేజర్ న్యూ సూర్య: కాళేశ్వరం గ్రామానికి చెందిన గుజురోత్ శ్రావణి కి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగం వరించింది. ఇదే కాకుండా, మరో మూడు ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలు కూడా త్వరలో అందనున్నాయి. ప్రస్తుతం ఒక ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం అందింది. చిన్నప్పటి నుంచి పేదరికం, కష్టాలు, అనేక అడ్డంకుల మధ్య చదువును కొనసాగించి, పట్టుదలతో ముందుకు సాగిన శ్రావణి ఈ విజయం సాధించడం నిజంగా గర్వించదగ్గ విషయం. ఈ శుభవార్తతో ఆమె తల్లి, కుటుంబ సభ్యులు ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. వారి కష్టాలకు దక్కిన మధురమైన ఫలితం ఇది.ఈ విజయాన్ని తెలుసుకున్న గ్రామస్థులంతా శ్రావణికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఇది ఒక్క శ్రావణి విజయం కాదు కాళేశ్వరం గ్రామం మొత్తం గెలిచిన విజయం అని అభినందిస్తున్నారు.



# నరక ప్రయాణం

మొదటి పేజీ తరువాయి..

మిగిలాయి కోట్లాది రూపాయల ఖర్చు, హైటెక్ హంగులు అంటూ గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ట్రాఫిక్ నియంత్రణంలో ఘోరంగా విఫలమై చేతులెత్తసింది. శుక్రవారం రాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు భక్తులు ట్రాఫిక్ లో చిక్కుకోవడం వైఫల్యానికి పరాకాష్ట అనే వ్యా ఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా బిపి, షుగురు, చిన్నారుల బాధలు వర్ణనాతీతం. కనీసం తాగడానికి నీళ్లు లేక , తిన డానికి తిండి లేక వాహనాల్లో అలమట్టించినట్లు తెలిపారు. చిమ్మని చీకట్లో చలిలో అడువుల్లో తీవ్ర ఇబ్బందులు పడినట్లు వారు వాపోయారు. ముఖ్యంగా పస్రా నుంచి మేడారం చేరుకోవడానికి భక్తులకు ఏకంగా 6 గంటల సమయం పడుతుండటం అధికారుల వైఫల్యానికి పరాకాష్ట అనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మేడారం నుండి హనుమకొండ చేరుకోవడానికి సుమారు 9 గంటల సమయం పట్టింది. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు మేడారం నుండి బయలు దేరిన భక్తులు శనివారం తెల్లవారుజామున హనుమకొండ లో దిగారు. వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, డ్రోన్లు, ఉన్నా ఎక్కడ ట్రాఫిక్ జామ్ అవుతున్న పసిగట్టి క్లియర్ చేయడంలో అధికారులు విఫలం అయ్యారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. జాతర ను ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రచారం చేసుకున్నప్పటికి ఆచరణలో మాత్రం భక్తులకు కష్టాలే మిగిలాయి. జాతర చివరి రోజైన శనివారం జన సందోహం పోటెత్తడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. అడుగడుగునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఏది ఏమైనా భక్తుల ఆనందం కాస్తా ఆవేదనగా మారింది.





# ప్రజాపాలననే ప్రజలు కోరుకుంటున్నారు

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

### తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ, ప్రజా సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి



తొర్రూర్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలననే ప్రజలు కోరుకుంటున్నారని తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ ప్రజా సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం తొర్రూర్ మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి మాట్లాడుతూ, గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గం ప్రజలకు అన్యాయం చేశారని, ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. దానిలో భాగంగానే, పేద వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు 200యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతులకు సన్న వడ్లకు బోనస్ లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదింటి కల సహకారం చేశామన్నారు. రేపు జరగబోయే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి, ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. తొర్రూరు పట్టణంలో ఒకటో వార్డు రెండో వార్డులో డ్రైనేజీ సమస్యలు తాగునీటి సమస్యలు కరెంటు సమస్యలు ఉన్నట్టు తన దృష్టికి వచ్చాయని, ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా తొర్రూర్ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నేను దత్తత తీసుకుంటానని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణాన్ని సుందరీ కరిస్తానన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో, ఉండవలసిన సబ్ రిజిస్టర్ కార్యాలయం ఫైర్ స్టేషన్ , ఇక్కడే ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడ ఉన్న మంత్రి తన వ్యక్తిగత అభివృద్ధినే చేసుకున్నాడు తప్ప, మున్సిపాలిటీ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కావున తొర్రూరు మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన పేర్కొన్నారు. ఎందుకంటే ఇక్కడ మీరు గెలిపించుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎంపీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాని వాళ్లకు మూడు దాపాల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఇది పేదల ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఏది ఏమైనా తెలంగాణ ప్రాంతంలో ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం సాధించిందని రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా అంతకు రెట్టింపు విజయాన్ని కాంగ్రెస్ పార్టీ, సొంతం చేసుకోబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్, రెండో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తునం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సోమ రాజశేఖర్, ఐదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి చాపల బాపురెడ్డి, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పంజా కల్పన, 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బొమ్మెర బోయిన సుజాత వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయ్ పాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహిళా నాయకులు పింగిలి ఉష, వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వనదేవతలకు వందనం..!

### మళ్లీ రెండు సంవత్సరాలకు వస్తాం దీవించండి వనదేవతల్లారా

### తిరుగు ప్రయాణంలో భక్తులు

### ముగిసిన మహా జాతర

తాడ్వాయి జనవరి 31మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈనెల 28 నుంచి 31 వరకు జరిగిన మహా జాతరకు కోట్లాది భక్తులు మేడారం సమ్మక్క-సారలమ్మ దర్శించుకుని మొక్కులు చెల్లించారు.మహా జాతర శనివారం ముగియడంతో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు తమ స్వగ్రామాలకు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగిన జాతరలో భక్తులు రెడ్డిగూడెం, ఊరట్టం,కన్నెపల్లి, కొత్తూరు తదితర ప్రాంతాల్లో బస చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి దేవతల గద్దెలను దర్శించి పసుపు, కుంకుమ, బంగారం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.గత నెల రోజులుగా అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మూడు రోజులపాటు మాహా జాతరలో ఉండి కోళ్లను, మేకలను, అమ్మవారికి నిలువెత్తు బెల్లం బంగారం చెల్లించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. అమ్మవార్ల ఆశీస్సులతో సంతోషంగా తమ స్వగ్రామాలకు తిరిగి వెళుతున్నారు.







## ముగిసిన పూరేడు గుట్ట జాతర

### నాలుగు హుండిల తరలింపు

చిట్యాల, జనవరి 31 మేజర్ న్యూస్: మండలంలోని వెంచరామి కాల్వపల్లి శివారులో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ పూరేడు గుట్ట జాతర విజయవంతంగా ముగిసింది. శనివారం సమ్మక్క సారలమ్మ గద్దె ల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సమ్మక్కను పూరేడు గుట్టకు, సారలమ్మను ఓడేడుకు తీసుకెళ్లారు. వనదేవతల ప్రవేశంతో పూరేడు గుట్ట జాతర ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసినట్లు జాతర చైర్మన్ నాయని స్వామి, కమిటీ సభ్యులు కచ్చు రాజేశ్వరి, కల్లపెల్లి చిన్న సదయ్య లు తెలిపారు. జాతరలో ఏర్పాటు చేసిన హుండిలో భక్తులు వేసిన కానుకలను నాలుగింటిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# నోడల్ అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు



వరంగల్ ,జనవరి 31, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో, అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు వీరారెడ్డిలతో కలిసి జిల్లా నోడల్ అధికారులతో కిల్లు శివకుమార్ నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమష్టిగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం సూచనల మేరకు సమయానికి పూర్తి చేయాలని, అన్ని అంశాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సిబ్బంది కేటాయింపు, శిక్షణ, లాజిస్టిక్స్పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోడల్ అధికారులు తమ విధుల నిర్వహణలో పూర్తి పారదర్శకత తో వ్యవహరించాలని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించాలని అన్నారు. ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను అత్యంత బాధ్యతతో, తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో అందరూ అంకితభావంతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు భాస్కర్, సుధీర్ కుమార్, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించాలి

### మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 31 మేజర్ న్యూస్:నామినేషన్ల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించాలని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా, అత్యంత జాగ్రత్తతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అర్హత గల నామినేషన్లను మాత్రమే చెల్లుబాటు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ప్రతి నామినేషన్ను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితాను తక్షణమే ప్రజలకు తెలిసే విధంగా మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా సాగాలని, ప్రజాస్వామ్య విలువలకు ఎలాంటి భంగం కలగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య):మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో భూపాలపల్లికి రానున్న నేపథ్యంలో, ఆయన పర్యటనను భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శని వారం ఎమ్మెల్యే గండ్ర రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి గణపురం మండలం చెల్పూరు గ్రామ శివారులోని కర్నాలకుంట చెరువు సమీపంలో ఉన్న ఖాళీ మైదానాన్ని పరిశీలించారు. సీఎం సభ నిర్వహణకు సంబంధించి సభా వేదిక ఏర్పాటు, హెలీప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై ఎమ్మెల్యే గణపురం సీఐ కరుణాకర్ రావు, ఎస్ఐ రేఖ అశోక్లతో చర్చించి పలు సూచనలు చేశారు.

### మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో

# 24 గంటలపాటు హెల్ప్‌డెస్క్

### జిల్లా కలెక్టరేట్‌లో ప్రజలకు నిరంతర సేవలు

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి జనవరి 31 మేజర్ న్యూస్: జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో 24 గంటలపాటు హెల్ప్డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఈ హెల్ప్డెస్క్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలు, సూచనలు స్వీకరించబడతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి జిల్లా యంత్రాంగానికి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలోపు పరిష్కరించి, వాటి నివేదికలను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు తెలిపారు.ఈ హెల్ప్డెస్క్కు సంబంధించిన సెల్ నంబర్: 9030632608 కాగా, ఇది రోజుకు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.హెల్ప్డెస్క్ నిర్వహణ కోసం కింది సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారుఎస్.కే. అమ్జద్ అహ్మద్ అబ్బాస్ – నాయబ్ తహసీల్దార్ (ఎన్నికలు) ,హెచ్ సూపరింటెండెంట్ఎస్. సువర్ణ ఐటీ సెల్ (ఎన్నికలు)పి. నవీన్ సీనియర్ అసిస్టెంట్ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లయితే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

### ఎన్నికల నామినేషన్ల స్క్రూటీ ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



నర్సంపేట ,జనవరి 31 ,మేజర్ న్యూస్ సూర్య: మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం నర్సంపేట మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్క్రూటి ప్రక్రియను శనివారం ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియలు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయా అనే అంశాలను అబ్జర్వర్ పరిశీలించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో పాటించాల్సిన విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్క్రూటినీ అన్ని నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వ్యవహరించాలని, అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అబ్జర్వర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్, జిల్లా నోడల్ అధికారి నరసింహమూర్తి ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతర నిర్వహణలో సర్కారు ఘోర వైఫల్యం



**రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి**

**రీల్స్ కే పరిమితమైన పోలీసులు, మంత్రి**

**కేవలం అధికార పార్టీ ముఖ్యులు, విఐపి ల కోసమే పనిచేస్తున్న అధికారులు, పోలీసులు**

**బస్టాండ్లో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా లేవు**

**20 నుండి 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి 6 నుండి 7 గంటల సమయం**

**గద్దెల దగ్గరా భక్తులకు తప్పని తిప్పలు**

ములుగు క్రైమ్, జనవరి 31(మేజర్ న్యూస్ సూర్య): ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో కాంగ్రెస్ సర్కారు ఘోరంగా విఫలమైంది. పవిత్రమైన వనదేవతల జాతరను మంత్రి, పోలీసులు తమ రీల్స్, పబ్లిసిటీ స్పాట్ గా మార్చుకున్నారు. పని పక్కన పెట్టి మరీ పబ్లిసిటీ స్టంట్ లు చేస్తున్నారు. ఫలితంగా లక్షలాది మంది భక్తులు ఇబ్బందుల పాలవుతున్నారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన లక్షలాది మంది భక్తులకు బస్సులు లేవు. కనీసం అక్కడి భక్తులకు తాగడానికి నీళ్లు లేవు. మహిళలకు, చంటి పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. చంటి పిల్లలకు ఏదైనా సమస్య వస్తే చూడటానికి కనీసం డాక్టర్లు లేరు. పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ నియంత్రణపై ఫోకస్ పెట్టకపోవడం వల్ల కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్ అయ్యింది. 20 నుండి 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి 6 నుండి 7 గంటల సమయం పడుతోంది. 40 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. అంటే ప్రయాణం ఎంత నరకంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. శుక్రవారం రోజు భక్తుల తాకిడి పెరగడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. జాతర ప్రారంభం కాకముందే వచ్చి హడావుడి చేసి పోయారు. పోలీసులు కూడా అప్పటి నుండేసోషల్ మీడియాలో వీడియోలతో హల్చల్ చేశారు. కానీ తీరా ఇప్పుడు కోట్లాది మంది భక్తుల వచ్చే సమయంలో పూర్తిగా చేతులెత్తేశారు. మేడారంలో ఉన్న మంత్రి సీతక్క .. వచ్చే వీఐపీలను రిసీవ్ చేసుకుని, దర్శనం చేయించే పనిలో ఉంటున్నారు. ఐపీఎస్ అధికారులు కూడా వారిచుట్టూనే తిరుగుతున్నారు. వీఐపీలు లేనప్పుడు అక్కడే ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సేద దీరుతున్నారు. కానీ సాధారణ భక్తులను మాత్రం పట్టించుకోవడం లేదు. ట్రాఫిక్ నియంత్రణను పట్టించుకోవడంతో లేదు. దీంతో సాధారణ ప్రయాణికులే కాదు.. చాలామంది పోలీసు ఉన్నతాధికారులు కూడా





7నుండి8 గంటల పాటు ట్రాఫిక్ లో చిక్కుకుపోయారు. మేడారంలో రీల్స్ చేస్తూ హడావుడి చేస్తున్న పోలీసులు.. మేడానికి వచ్చే మార్గంలో పరిస్థితులు.. ట్రాఫిక్ ఇబ్బందులపై ఫోకస్ పెట్టకపోవడంతోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

### గద్దెల దగ్గర అవే ఇబ్బందులు..

ఎలాగోలా తిప్పలు పడి గద్దెల దగ్గరకు చేరినా.. అక్కడ కూడా అదే పరిస్థితి. ఏదో అభివృద్ధి చేశామని చెప్పుకున్న కాంగ్రెస్ సర్కారు.. భక్తులకుకొత్త తిప్పలు తీసుకొచ్చి పెట్టింది. మాస్టర్ ప్లాన్ పేరుతో.. గద్దెల దగ్గరకు వెళ్లేందుకు ఒకే మార్గాన్నిఏర్పాటు చేసింది. దీంతో గద్దెల దగ్గర భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు కూడా ఇలాంటి దారుణ పరిస్థితులు చూడలేదు. పోలీసులు రీల్స్ కంటే కూడా రియల్ డ్యూటీపై ఫోకస్ పెట్టడంతో ప్రజలు సాఫీగా వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించి పోయారు. కానీ ఇప్పుడు అటు పోలీసులు.. ఇటు మంత్రి.. అంతా రీల్స్ .. పబ్లిసిటీ స్టంట్లకు పరిమితం కావడంతో.. భక్తులు ఆగ్రహించి ఏకంగా మంత్రి వాహనంపైనే దాడి చేసే పరిస్థితి వచ్చిందంటే.. జాతర నిర్వహణలో రేవంత్ సర్కారు ఏ స్థాయిలో విఫలమైందో అర్థం చేసుకోవచ్చు.







# తిరుగు ప్రయాణం అవుతున్న భక్తులు

## మూడు రోజులపాటు జరిగిన మహా జాతర

తాడ్వాయి జనవరి31 మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుంచి మేడారం చేరుకున్న భక్తులు అమ్మవార్ల ఆశీస్సుల కోసం మూడు రోజులపాటు మేడారం పరిసర ప్రాంతాలైన రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు ప్రాంతాలలో బస చేశారు. బుధవారం సారలమ్మ ,పగిడిద్దరాజు, గోవిందరాజు, గురువారం సమ్మక్క దేవత గద్దెలపై చేరుకోవడంతో భక్తులు బస చేసిన గుడారాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి దేవతల గద్దెలను దర్శించుకుని ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం పసుపు కుంకుమ బంగారం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ తమ గుడారాలకు చేరుకొని శనివారం అమ్మవారికి అత్యంత ప్రతికరమైన నైవేద్యాలు వండి ఆరగించారు. భక్తులు కుటుంబ సభ్యులతో విందు భోజనాలు చేశారు. శనివారం సాయంత్రం అమ్మవార్లు గద్దెల నుంచి సమ్మక్క చిలకలగుటకు, సారలమ్మ, కన్నెపల్లి ,గోవిందరా జులు కొండాయి, పగిడిద్దరాజు పోనుగొండ్ల కామారం ఆయా గ్రామా లకు తరలి వెళ్లడంతో






భక్తులు మేడారం నుంచి తిరుగు ప్రయాణం అయ్యారు.దీంతో మేడారం పరిసరాలు బోసిపోతున్నాయి. ఖాళీ గుడారాలు దర్శనమిస్తున్నాయి . నాలుగు రోజులపాటు కళకళలాడిన మేడారం పరిసరాలు అందవికారంగా ఉన్నాయి.ఏది ఏమైనప్పటికీ భక్తులు తమ స్వగ్రామాలకు తిరిగి సంతోషంగా వెళుతున్నారు.



## కోటగుళ్లలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పూజలు



గణపురం రూరల్ జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జ్ దిలీప్ కుమార్ నాయక్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 31 ,మేజర్ న్యూస్ సూర్య: అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ స్రూటి ప్రక్రియను పరిశీలించారు. ఆర్వో లు నామినేషన్ పత్రాలనుక్షుణ్ణంగా పరిశీలించిఅభ్యర్థులను ఖరారు చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఎవరి నైనా రిజెక్ట్ చేస్తే నేడు ఆపిలేట్ అథారిటీ అయినా ఆర్డీవో ని సంప్రదించ వలసిందిగా తెలిపారు










### కుటుంబ సమేతంగా సమ్మక్క-సారలమ్మలను దర్శించి మొక్కులు చెల్లించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మేడారం (సూర్య బ్యూరో), జనవరి 31, మేజర్ న్యూస్: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కుటుంబ సమేతంగా శనివారం మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గద్దెలపై కొలువైన శ్రీ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా





నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెంట అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఎండోమెంట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ వేగవంతం

### జిల్లాలో ఇప్పటికే 60 శాతం పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 31 మేజర్ న్యూస్:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఇప్పటికే 60 శాతం పూర్తైనట్లు తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి






నుంచి ఖచ్చితమైన వివరాలు సేకరిస్తామని స్పష్టం చేశారు. మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్ విజిట్లు చేయాలని ఆదేశాలు ఇస్తామని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, మ్యాపింగ్ శాతాన్ని పెంచే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అలాగే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.ఓటర్ల సౌలభ్యం కోసం బుక్ ఎ కాల్ సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమని, ఈ విషయంలో అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ జామ్


### బస్సులు టైంకు రాక భక్తుల ఇబ్బందులు

### పస్రా,మేడారం దగ్గర మూడు గంటల నుంచి ట్రాఫిక్ జామ్



మేడారం, జనవరి 31,మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర చివరి రోజు కావడంతో రోడ్లపై వాహనాలు జామ్ ,భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమ్మక్క సారాలమ్మ తల్లులు వనంలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉండడంతో పెద్దఎత్తున భక్తులు అమ్మవార్లను దర్శించుకొంటున్నారు.మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు చివరి రోజు కావడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి. ట్రాఫిక్ లో చిక్కుకోవడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు.సమ్మక్క సారలమ్మ తల్లులను శని వారం సాయంత్రం వనంలోకి వెల్లుతుండటంతో ముందస్తు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ట్రాఫిక్ సమస్య పూర్తిగా అస్తవ్యస్తం కావడంతో పోలీసులపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.30 నిమిషాల నుండి బస్సులు కదలకుండా ఉండడంతో చిన్నపిల్లలు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేస్తామన్న అధికారులు ఎక్కడున్నారంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు చివరి రోజు ఫెయిల్యూర్ అయ్యారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా భక్తుల ప్రవాహం కొనసాగుతున్నది.

# రామప్ప ను సందర్శించిన హైకోర్టు జడ్జిలు



వెంకటాపూర్(రామప్ప) జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం హైకోర్టు జడ్జీలు సృజన, రాణీలు కుటుంబ సమేతంగా సందర్శించారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించారు. అనంతరం ఆలయ విశిష్టతను శిల్పకళ ప్రాముఖ్యతనూ టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. వారి వెంట కోర్టు, రెవెన్యూ, పోలీస్ దేవాదాయ శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు ఉన్నారు.



## ప్రత్యేక సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 31, మేజర్ న్యూస్: ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవో లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి తరపున బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని తెలిపారు.వీసీ అనంతరం జిల్లాలో జరుగుతున్న సర్ మ్యాపింగ్ పురోగతిపై కలెక్టర్ మాట్లాడుతూ ఈఆర్వో లు, ఏఈఆర్ఓలు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# ఉర్సు రంగసముద్రం చెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఇరిగేషన్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్, జిడబ్ల్యూ ఎం సి ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన

వరంగల్ టౌన్, జనవరి 31 ,మేజర్ న్యూస్ సూర్య: ఉర్సు రంగసముద్రం చెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ పరిధి లోని ఉర్సు రంగసముద్రం చెరువు పనులను ఇరిగేషన్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్ జీ డబ్ల్యూ ఎం సి ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్ధవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు





సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకంలో భాగంగా వరంగల్ పరిధిలోని ఉర్సు రంగసముద్రం చెరువు ఎంపిక కావడం జరిగినందున ఫోర్ షోర్ బండ్ అభివృద్ధి పనులను చేపట్టుటకు ప్రతిపాదనలు పూర్తి చేసి పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం వారు టెండర్ పిలిచినందున సంబంధిత అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ వెంటనే మొదలు పెట్టేలా చూడాలని అన్నారు. పనులను గ్రౌండ్ చేయడానికి ఇంజనీరింగ్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్ జీ డబ్ల్యూ ఎం సి ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయం తో పని చేయాలని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం గా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్ , పబ్లిక్ హెల్త్ డి ఈ మొజామిల్, బల్దియా డి ఈ రంగారావు ,ఏ ఈ సౌజన్య ,ఇరిగేషన్ ఏ ఈ వేణుగోపాల్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వన దేవతలను దర్శించుకున్న ప్రముఖుల కుటుంబాలు

మేడారం బృందం 31జనవరి మేజర్ న్యూస్ సూర్య : ఆది వాసీల ఆరాధ్య దైవాలు సమ్మ క్క సారలమ్మ, పగి డిద్దరాజు గోవిందరాజుల గద్దెలను శని వారం ప్రభుత్వ ప్రముఖ అధి కారులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆదివాసిల ఆచార సంప్రదాయాల ప్రకారం పసుపు కుంకుమ బంగారం బెల్లం సమ ర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఇం దులో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి అనితా రామచంద్రన్,స్థానిక కలెక్టర్ దివాకర దంప తులు, మహబూబాబాద్ ఎస్పీ శబరిష్ దంపతులు,







అదనపు కలెక్టర్ మహేందర్ జీ, హైకోర్టు జడ్జిలు విజయసేనారెడ్డి, సృజన, రాణి, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్ యులు ప్రవిణ్, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మినా రాయణ, తదితరులు గద్దెలపై కొలు వైన సమ్మక్క, సారలమ్మ అమ్మవా ర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించి



మొక్కులు తీర్చుకున్నారు ఎండోమెంట్ శాఖ అధికారులు పూజారులు ఆలయ మర్యాదల ప్రకారం అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.







# పనులు వేగవంతం చేయాలి



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

భూపాలపల్లి రూరల్,(రేగొండ) జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పనులు వేగవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణం మొత్తం తిరుగుతూ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి పలు సూచనలు చేశారు. రెండు మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్

గ్రీన్ ఉడ్ పాఠశాలలో జాతీయ రహదారి

మాసోత్సవం ముగింపు వేడుకలు

రోడ్డు భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన అధికారులు

మహదేవపూర్, జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య:రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి మాసోత్సవం ముగింపు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎఎస్పీ నరేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రహదారి నియమాలు





తప్పనిసరిగా పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.వారు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.అజాగ్రత్త, నిర్లక్ష్యం, అధిక వేగం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటితో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం భారంగా భావించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, సురక్షిత ప్రయాణం ద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబాలకు కూడా నష్టం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ఐఎంవీఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, ఐరాడ్ డిపిఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగులమ్మ మూల మలుపు వద్ద

## గార్డ్ రెయిల్స్ ఏర్పాటు

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



మల్హర్, జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మంథని - కాటారం ప్రదాన రహదారి అయిన కొయ్యూరు నాగులమ్మ మూల మలుపు నుండి బొగ్గుల వాగు వంతెన వరకు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు రోడ్డు కు ఇరువైపుల గార్డ్ రెయిల్స్ ను ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలతో పాటు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బొగ్గులవాగు వంతెన నుండి నాగులమ్మ క్రాస్ వరకు ఉన్న మూల మలుపు ప్రమాదకరంగా ఉండడంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాద బారిన పడకుండా గార్డెన్ రెయిల్స్ ను ఏర్పాటు చేశారు.

## దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తుల గడువు పెంపు

జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి

భూపాలపల్లి రూరల్, జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అర్హత కలిగిన దివ్యాంగుల నుంచి ఉపకరణాల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి 10తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ( డీజీవో బి ఎం ఎం ఎస్) ద్వారా ఈ ఉపకరణాలు మంజూరు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు కేటాయించిన ఉపకరణాలు మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు08,హైబ్రిడ్ వీల్ చైర్లు 01ల్యాప్టాప్లు 04,చేతి కర్రలు 13,వీల్ చైర్లు 03,ట్రై సైకిళ్లు03,స్మార్ట్ కేన్స్ 06. అర్హత కలిగిన దివ్యాంగులు జ్టిఇటు//జౌఘ్ఘుర్ఘుటఛిజుజౌ౨.జీ వెబ్సైట్లో 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు సంబంధించి సందేహాల నివృత్తి కోసం హెల్ప్లైన్ నెంబర్ 155326 లేదా 9652311804 నంబర్లలో సంప్రదించవచ్చని మల్లీశ్వరి తెలిపారు.

## గుర్రంపేట మినీ జాతరలో సింగరేణి జీఎం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



భూపాలపల్లి రూరల్, జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరలో భూపాలపల్లి సింగరేణి జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి తల్లులను దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజేశ్వర్ రెడ్డిని డిప్యూటీ తహశీల్దార్ అంజలి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుర్రంపేట సర్పంచ్ కోడూరి రమేష్ గౌడ్, ఉత్సవ కమిటీ చైర్మన్ సారంగపాణి, జీడీ రాజు, సదయ్య లు ఉన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ - సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం



వెంకటాపురం నూగూరు జనవరి 31 సూర్య మేజర్ న్యూస్: సిఆర్పిఎఫ్ 39వ బెటాలియన్ వారి ఆర్థిక సహకారంతో ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మండలాల్లోని 125 మంది నిరుద్యోగ యువతి, యువతులకు మహిళల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచే ఉద్దేశ్యంతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంశుక్రవారం నుండి ఆదివారం వరకు విజయవంతంగా అమలు చేయబడింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం -సిఆర్పిఎఫ్ వనసమాఖ్య ఆద్వర్యం లో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అధిధిగా సి ఆర్ పి ఎఫ్ 39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మూంగ్ అసిస్టెంట్ కమాండెంట్ డా. ప్రశాంత్, ప్రసస్త వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ ట్రైనింగ్ పార్టనర్ వనసమాఖ్య సీఈవో డి.శ్రీనివాసులు వనసమాఖ్య ప్రాజెక్ట్ కొ-ఆర్డినేటర్ .డి శివ ఈ నెలరోజులు శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్ లు వనసమాఖ్య సిబ్బంది శిక్షణ పొందిన 125 ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో నైపుణ్య కోర్సుల్లో ప్రతి బ్యాచ్కు 25 మంది చొప్పున పాల్గొని నిక్షనార్దులయ్యారు ఎలక్ట్రిషియన్ శిక్షణ 25,మొబైల్ రిపేరింగ్ శిక్షణ-25,కంప్యూటర్ రిపేరింగ్ శిక్షణ-25,సోలార్ టెక్నీషియన్ శిక్షణ-25మహిళల కోసం ప్రత్యేకంగా టైలరింగ్ శిక్షణ-25 మంది చొప్పున ప్రతి కోర్సు కూడా శిక్షణార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ ఆధారిత శిక్షణ అందించే విధంగా రూపొందించబడింది. పరికరాల వినియోగం, భద్రతా ప్రమాణాలు, వృత్తిపరమైన పనితనం, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ అందించడమైనది. ఎలక్ట్రిషియన్ శిక్షణ 25,మొబైల్ రిపేరింగ్ శిక్షణ-25,కంప్యూటర్ రిపేరింగ్ శిక్షణ-25,సోలార్ టెక్నీషియన్ శిక్షణ-25మహిళల కోసం ప్రత్యేకంగా టైలరింగ్ శిక్షణ-25 పైన తెలిపిన గ్రూప్ లకు మంచిగా ప్రతిభ కనపరిచిన ఒక్కో గ్రూప్ కు ఫస్ట్ ,సెకండ్ ,థర్డ్ మూడు భాహుమతులతో పాటు శిక్షణ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బ్యాగ్ కిట్ లు మరియు సర్టిఫికేట్ లు అందజేశారు .శిక్షణ కాలవ్య వధిలో శిక్షణార్థుల హాజరు, క్రమశిక్షణ నేర్చుకునే ఆసక్తి అత్యంత ప్రశంసనీ యంగా ఉంది. ఈ శిక్షణ ద్వారా యువత మహిళల్లో స్వయం ఉపాధి పట్ల అవగాహన,ఉద్యోగ అవకాశాలు పొందే పుణ్యాలు,ఆత్మవిశ్వాసం ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళుతున్నట్లు స్పష్టంగా గమనించబడింది. అని వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ తెలియజేసారు .వనసమాఖ్య ద్వారా నాబార్డ్ సహకారం తో 10 గ్రామాల్లో మాతోట ప్లాంటేషన్ తో పాటు



పేద గిరిజన కుటుంభాలకు జీవనో పాధి మెరుగుదలకోసం అనేకకార్యక్రమాలు చేపడుతుంది. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి నిరంతర మార్గనిర్దేశం, భద్రతా సహకారం మరియు లాజిస్టిక్ మద్దతు అందించిన సిఆర్పిఎఫ్ 39వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ ప్రశాంత్ కుమార్ శ్రీవాస్తవ అసిస్టెంట్ కమాండెంట్ డా. ప్రశాంత్ కు ఇంప్లిమెంటింగ్ పార్ట్నర్గా వనసమాఖ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.







# మేడారం ప్రయాణికుల అరిగోస



### గంటల తరబడి ట్రాఫిక్ లోనే
### చట్టి బిడ్డలతో తీవ్ర ఇబ్బందులు
### కనీసం తాగడానికి నీళ్లు కూడా లేక అవస్థలు

మంగపేట/మేడారం, జనవరి 31, సూర్య (మేజర్ న్యూస్):మేడారం మహా జాతరలో అమ్మ వార్లను దర్శనం చేసుకోవడం కోసం వచ్చిన భక్తుల యొక్క ప్రయాణం వర్ణనతీతంగా మారింది. తల్లుల దర్శనం కోసం వచ్చే, ప్రయాణికులు, దర్శనం తరువాత వెళ్లే ప్రయాణికులు మేడారం నుంచి మొదలు కొని పస్రా వరకు గంటల తరబడి ట్రాఫిక్ లో ఇబ్బందులు పడుతున్నారు. తాడ్వాయి నుంచి మేడారం వెళ్ళ డానికి సుమారు 4 గంటలు బస్సులలో, వాహనాలలో ట్రాఫిక్ సమస్య కారణంగా వేచి ఉంటున్నామని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చంటి బిడ్డలతో గంటల తరబడి ట్రాఫిక్ కారణంగా వేచి ఉన్నామని, కనీసం త్రాగడానికి నీళ్లు కూడా లేకపోవడంతో ఆకలి, దప్పులతో అలమటించామని ప్రయాణికులు తమ దుఃఖంని వెళ్ళబుచ్చుకు న్నారు. ట్రాఫిక్ సమస్య కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతుంటే పోలీస్ అధికారులు చేతులెత్తే యడంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారి ప్రయాణికులు గంటల పాటు బస్సుల్లో, తమ తమ వాహనాల్లో మగ్గిపోయారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



వరంగల్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని,జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత,విలీనం నిలిపివేసి,ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు,తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్ పిలుపు మేరకు ఫిబ్రవరి 5న ఢిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి సంబంధించి వరంగల్ డీఈవో కార్యాలయంలో వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతు చలో ఢిల్లీ ,మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్,డిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల గోవిందరావు, పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు అర్షం సురేష్,టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాద్ రావు,ఆనందచారి,నరసింహులు, గుండు కరుణాకర్ ,రవీందర్,భీమల్ల సారయ్య,జి. వెంకటేశ్వర్లు, బి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది



### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలి

### రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వర్ధన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్లు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శనివారం బిరఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కొత్తబస్టాండ్ నుండి అంబేద్కర్ వరకు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ ముఖ్య కర్యకర్తల సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలలో అనుసరించాల్సిన కార్యచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లలో వర్ధన్నపేటలో తట్టేడు మట్టి కూడా తీయలేదన్నారు. ఎన్నికలు సమీపంచడంతో ప్రచారంలో అభివృద్ధిపై ఏమి మాట్లాడాల్లో తెలియక ఏదో ఒక కేసులో కేసిఆర్, కేటిఆర్, హరిష్రవులకు నోటీసులు అందించి ప్రజల దృష్టిని ఆటువైపు మళ్లీంచేందుకు ప్రయత్నించి ఎన్నికలలో పబ్బం గడుపుతుందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులను ఆపిన గణత ఆంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఆరోగ్యనికి భరోసా కల్పించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వంహయంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రూ.26కోట్ల రూపాయాలు ఆర్థిక శాఖ మంజూరు చేసి పనులు ప్రారం భిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నాగరాజు ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద శం కుస్థాపన చేశారని, మున్సిపలిటి ఎన్నికల కోసం మళ్లి వర్ధన్నపేటలో శంకుస్థాపన చేయడం ప్రజలను మోసం చేయడం కాద అని ప్రశ్నించారు. వర్ధన్నపేటలో బిఆర్ఎస్ హయంలో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ పనులు ఎం దుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. వర్ధన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ చేసింది ఏమి లేదని విమర్శించారు. వర్ధన్నపేట మున్సిపలిటి 12 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గోదుమల మధు, మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, పార్టీ అభ్యర్థులు, తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు బిఆర్ఎస్ పార్టీ పిలుపు



వెంకటాపురం నూగూరు జనవరి 31 సూర్య మేజర్ న్యూస్ : ఆదివారం ఉదయం10: 30 నిమిషాలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు పిలుపు మేరకు వెంకటాపురం మండల నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు సభ్యులు అందరూ కలిసికట్టుగా పెద్ద ఎత్తున పాల్గొని వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శాంతియుతంగా ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై ప్రస్తుత ప్రభుత్వం ఆరు గారంటీలు 66 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన చేతకాక కాంగ్రెస్ మంత్రుల బొగ్గు కుంభకోణం వార్తలు రాకుండా డైవర్ట్ రాజకీయలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక, రాజకీయ కక్షసాధింపు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ ని వేధిస్తోందని, రాజకీయ వేధింపుల్లో భాగంగా ఆయనను అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, ఇప్పుడు సిట్ ( ఎస్ ఐ టి) విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన నీచమైన వైఖరి అని తెలియజేశారు.

## చిట్యాల బస్ పాయింట్ నుండి మేడారం జాతరకు 132 ట్రిప్పులు

### 5467 మంది భక్తుల తరలింపు

చిట్యాల, జనవరి 31 మేజర్ న్యూస్: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు మండల కేంద్రంలో పరకాల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బస్సు సెంటర్ ను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సెంటర్ నుండి మేడారం జాతరకు చిట్యాల, మొగ్గులపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన భక్తులు 132 ట్రిప్పుల్లో 5467 మంది భక్తులను సురక్షితంగా తరలించినట్లు క్యాంపు ఇన్ చార్జీలు కే కుమారస్వామి, సాదా నందకుమార్ లు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్ సెంటర్ ను విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు, భక్తులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కంచర్ల శ్రీనివాస్, యాదగిరి, లక్ష్మీనారాయణ, నరసింహారావు, రవీందర్, సతీష్, రమేష్, సారయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డలు ఉన్నత చదువులు చదవాలి

### దళిత బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న మాస్ సంస్థ....సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ విజయ్ కుమార్ సీనపెల్లి



వర్ధన్నపేట డిసెంబర్ 31 మేజర్ న్యూస్ సూర్య: పేద బిడ్డలు ఉన్నత చదువులు చదివి.,ఉన్నంతంగా ఎదగడమే లక్ష్యంగా మాస్ సంస్థ పనిచేస్తుందని డాక్టర్ విజయ్ కుమార్.,(ఉమ్మడి వరంగల్ జిల్లా మాస్ ఇంచార్జ్) అన్నారు. అయినవోలు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రాడపాక భారత్ తండ్రి లేని నిరుపేద విద్యార్థి (ఇఖ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్.,హైదరాబాద్ లో 2 ఇయర్ చదువుతున్నాడు) చదువులో ఎంతో ప్రతిభ ఉన్నా ఆర్థికంగా వెనకబడి ఉన్న కుటుంభం., తల్లి కూలి చేసి చదివిస్తున్న వీరి కుటుంభం నేపథ్యం తెలుసుకున్న ' ₹మహా ఆది సేవ సంస్థ సభ్యులు ₹డా'జన్ను నరేందర్ సంస్థ దృష్టికి తీసుక వెళ్లగా,శనివారం సంస్థ నుండి విద్యార్థికి కళాశాల ఫీజు.,పుస్తకాల మరియు హాస్టల్ వసతి 6 నెలలకు గాను సంస్థ నుండి 30,400/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు డా ' విజయ్ కుమార్ మాట్లాడుతూ డా బి.ఆర్ అంబేద్కర్ ₹ పిలుపైన ' ₹పే బ్యాక్ టు ది సొసైటీ ' అనే సిద్ధాంతం మీద మాస్ గత 6 సంవత్సరాలుగా మన రొండు తెలుగు రాష్ట్రాలలో, దాదాపు 250 మంది పేద విద్యార్థులకు 33,18,208 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాలలో అందించారని తెలిపారు. ఎవరైనా నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకై ఆర్థికపారమైన ఇబ్బంది ఉన్న , పేద విద్యార్థులకి సహాయం చేయదలచిన దాతలు క్రింద నెంబర్ 9010730380 కి కాల్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ₹మాస్ సంస్థ సభ్యులు , ఇరుగు వెంకన్న,ఇల్లందుల బాబు., లింగాల శ్రీనివాస్., డా విక్రమ్ కుమార్, మునిగాల వినయ్ కుమార్ పాల్గొన్నారు.



## అధికారులు జవాబుదారితనంగా ఉండాలి సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

కాటారం, జనవరి 31, మేజర్ సూర్య న్యూస్: ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంగా ఉండాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్నారు.శనివారం యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ 2026 నూతన క్యాలెండర్ ను సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఎంతో ఉపయోగపడుతుందన్నారు.గ్రామాల అభివృద్ధికి,పాలనలో పారదర్శకత స,హ చట్టంతోనే సాధ్యమన్నారు.సహచట్టం సామాన్యుడికి ఒక వజ్రాయుదం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్,మండల కమిటీ సభ్యుడు బూడిద రాజ సమ్మయ్య , ఆంధ్రప్రభ రూరల్ విలేకరి కాయిత తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ జయంతి వేడుకలు



చిట్యాల, జనవరి 31 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కళాకారుడు గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్ల మల్లయ్య గద్దర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ తన ఆటపాటతో విప్లవ జ్యోతిగా నిలిచిన గద్దరని తెలిపారు. ప్రజాస్వామ్య తెలంగాణ రావాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ స్థాపించాడని, పాటను ఆయుధంగా మలిచిన ప్రజా గాయకుడు అని తెలిపారు. ఆయన మరణంతో తెలంగాణ గొంతుక మూగబోయిందని అన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జయశంకర్ జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల సీనియర్ నాయకులు గురుకుంట్ల కిరణ్, దాసారపు సాంబయ్య, చందర్, గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## వర్ధన్నపేట మున్సిపాలిటి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వర్ధన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ వంద పడకల ఆసుపత్రి కాటించే బాధ్యత నాదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ బిఆర్ఎస్ నాయకుల అసత్యా ప్రచారాలు ఈ ఎన్నికల్లో పని చేయవన్నారు. వరంగల్ ఉమ్మడి జాల్లాలోని మున్సిపలిటిలో 70 నుంచి 80 మున్సిపలిటిలలో శాతం కాంగెస్ జెండా ఎగురవేయడం ఖయం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ వార్డు కౌన్సిలర్ల గెలుపు కోసం ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి రూ.200కోట్ల రూపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు మేరుగైన వైద్యం అందించేందుకు రూ.26కోట్లతో 100పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన ఇటీవల కాలంలో చేసినటు తెలిపారు. అంతేకాక సభజైల్. మున్సిప్కోర్టు నిర్మాణపనులకు సైతం శం కువన చేశామని త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృతనీశ్చయంతో పని చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ వర్ధన్నపేట మున్సిపలిటి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎన్నికల అనంతరం స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపలిటిలో జరుగుతున్న ఎన్నికల్లో 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యదిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పసునూరి దయాకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఆయూబ్ ఖాన్, టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీం దర్రావు, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్రావు, టీపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్రావు, మార్కెట్ కమిటి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, అంబేద్కర్నగర్ సర్పంచ్ చీటురి రాజు, చిటురి అశోక్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మున్సిపల్ ఎన్నికల ఇం చార్జీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మేడారంలో విలేకరిపై పోలీస్ బాస్ ఆగ్రహం

## కవరేజ్ కి వెళ్లిన విలేకర్ ఫోన్ లాకున్న పోలీస్ అధికారి

## ప్రతీ జాతరలో మీడియాకు తప్పని ఇబ్బందులు

మేడారం, జనవరి 31, సూర్య (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలో అతిపెద్దగా గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేసింది మీడియానే అన్న విషయంలో సంకోచమమే లేదు. కానీ మేడారం జాతరలో మాత్రం పత్రిక విలేకరులపై పోలీస్ అధికారులు విరుచుకు పడటం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతా మా ఇష్టం, మేము చేసేది కరెక్ట్ అన్న.. రీతిలో పోలీసులు వ్యవహరించడంతో జాతరకి వచ్చిన భక్తులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దమ్మిడి ఆదాయం లేకున్నా, సొంత ఖర్చులతో ఎటువంటి రక్షణ లేకున్నా, గిరిజన బిడ్డల ఆరాధ్య దైవాలు అయిన, సమ్మక్క, సారలమ్మ తల్లుల జాతరను ప్రపంచం అంతా చూసే విధంగా మినిట్ టూ మినిట్ మీడియా ద్వారా అప్డేట్ పెడుతూ, ప్రతీ రోజు పత్రికల ద్వారా.. జాతర విశేషాలు ప్రజలకు తెలిసేలా చేసి, జాతర ప్రాముఖ్యతను పెంచడంలో మీడియా ముఖ్య పాత్ర పోషించినప్పటికి, జాతరలో మాత్రం పోలీస్ అధికారులు కవరేజ్ కి వెళ్లిన విలేకరుల ఫోన్లు లాకున్ని అవమానించడంతో మీడియా వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రతీ రెండు ఏళ్లకొకసారి జరిగే ఈ మేడారం



జాతరలో చిన్న, పెద్ద తేడాలేకుండా ప్రతీ రిపోర్టర్ సైతం తనదైన శైలిలో ఆ తల్లుల విశేష కథనాలు ప్రచురించి జాతర ఖ్యాతిని ప్రజలకు తెలిజెస్తున్నా.... పోలీస్ అధికారులు మీడియాపై చిన్న చూపు చూడటం ''భావ్యం కాదని'' జాతరకు వచ్చిన భక్తులు సైతం అంటున్నారు. ఇకపై నైనా ఇటువంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని మీడియా వర్గాలు కోరుతున్నాయి.



## దిగుబడి లేక దిగాలు చెందిన మిర్చి రైతు

వెంకటాపురం నూగూరు జనవరి 31 సూర్య మెజర్ న్యూస్ : వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న రైతు పంట సాగు చేయాలనే ఆలోచనతో ప్రతి సంవత్సరం వివిధ రకాల పంటలు సాగు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది వ్యవసాయం కలిసి రాకపోవచ్చన్న సందేహంతో కొందరు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టినా, మిర్చి రైతులు అధిక పెట్టుబడులు పెట్టి మిర్చి పంటను సాగు చేశారు. అయితే పంట కోత సమయానికి ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో రైతులు తీవ్రంగా దిగాలు చెందాల్సిన పరిస్థితి నెలకొంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మిర్చి రైతులు సగానికి సగం నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి రాగా, ఈ సంవత్సరం ఎకరానికి 6 క్వింటాళ్లు రావడమే కష్టతరంగా ఉందని మిర్చి సాగు చేస్తున్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గత సంవత్సరం క్వింటాల్ మిర్చి ధర రూ.12 వేల వరకు ఉండగా, ఈ సంవత్సరం క్వింటాల్ ధర సుమారు రూ.18 వేల వరకు పలుకుతోందని రైతులు తెలిపారు. ధర కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికీ, దిగుబడి మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మిర్చి సాగు విస్తీర్ణం కూడా తగ్గుముఖం పట్టిందని వారు పేర్కొన్నారు. మిర్చి పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు ఏ విధంగా తిరిగి వస్తాయా అనే ఆందోళనలో రైతులు ఉన్నారని, ప్రభుత్వం మిర్చి సాగు చేస్తున్న రైతులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**– నల్లు సుధాకర్ రెడ్డి**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**



మరిపెడ,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య): వ్యవసాయానికి పెట్టుబడిగా అందించే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతాంగానికి ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన సిపిఐ ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమై రెండు నెలలుగా కావొస్తున్నా రైతు భరోసా నిధులు ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో పెట్టుబడులకు డబ్బులు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు.ధరణి పోర్టల్ వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం భూ భారతి పోర్టల్ని తెచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు ఏ మాత్రం పరిష్కారం కావడం లేదని దానిని రైతాంగానికి అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,తురక రమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# జంతువు,పక్షులపై జాలి ఉండాలి



**– పశు వైద్యశాల ఎడ్జెర్ల డాక్టర్ హెచ్ మనోహర్ కృష్ణకుమార్**



మరిపెడ,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య): నోరులేని జీవులు జంతువులను కాపాడుకోవాలని పక్షులపై ప్రతి ఒక్కరికి దయా గుణం జాలి కలిగి ఉండాలని పశు వైద్యశాల శాఖ డాక్టర్ హెచ్ మనోహర్ కృష్ణ కుమార్ అన్నారు.శనివారం జంతువు సంక్షేమ పక్షోత్సవంలో భాగంగా మండలంలోని ఎడ్జెర్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పశు వైద్య అధికారి డా.హెచ్ మనోహర్ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువులను కొట్టినా,హింసించిన చట్టరీత్యా నేరమని,వేసవి కాలం ఆసన్నమైనందున జంతులకు,పక్షులకు నీటిని, ఆహారాన్ని ఎల్లవేళల అందుబాటులో ఉంచడం,వాటికి స్వేచ్ఛ నీ ఇవ్వడం మన కనీస బాధ్యత అన్నారు. జంతువులు లేనిదే భూమిపై మానవ మనుగడ సాగడం కష్టతరం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లచ్చపతి,ఉపసర్పంచ్ కృష్ణ,వార్డు మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిబోయిన నారాయణ, ఉపాధ్యాయులు నరసింహ, పవన్,పంచాయతీ కార్యదర్శి లత ప్రియాదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి, అంగన్వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

**– క్రీడల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది**

**– ఎంపీడీవో విజయ**

దంతాలపల్లి,జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను శనివారం ఎంపీడీవో విజయ ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి,ఏఎస్సై వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు



చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ సహనం జట్టు ఐక్యత పెంపొందుతుందన్నారు. విద్యతో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మంచి ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకన్న,భూలక్ష్మి,సృజన, వ్యాయామ ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**– సర్పంచ్ జెట్టి మహేశ్వరి – అజాద్ చంద్రశేఖర్**





దంతాలపల్లి,జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ జెట్టి మహేశ్వరి,ఉపసర్పంచ్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ ఆదేశానుసారం జిపి సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది శనివారం పారిశుద్ధ్య, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను చేపట్టారు. పంతులు తండాలో మంచినీళ్ల బావి చుట్టూ ఉన్న ముళ్ళ పొదలు,పిచ్చి మొక్కలను తొలగించారు. ఫీల్డ్ అసిస్టెంట్ జగన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు,ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ముమ్మరంగా చేపట్టారు. గ్రామంలో ప్రధాన రహదారి చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని కారోబార్ సోమలింగం ఆధ్వర్యంలో డోజర్ సాయంతో తొలగించారు. సెగ్రిగేషన్ షెడ్డు,డంపింగ్ యార్డ్ లో మైనర్ రిపేర్ పనులను చేపట్టారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ కృషి చేస్తున్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది

**– సర్పంచ్ చైతన్య నాగరాజు**

**– సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సర్పంచ్**



నెల్లికుదురు జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకునే గ్రామంలో చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ సహకారంతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నాయని మునిగలవీడు సర్పంచ్ బొల్లి కొండ చైతన్య నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు ఉగ్గ రాణి వెంకన్న, దుస్స రాధమ్మ లింగయ్య లకు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ప్రతి కష్టంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గిరగాని ప్రవీణ్ కుమార్,ఐత వెంకటలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లికొండ నాగరాజు, తుప్పతూరి రాజుయాదవ్, గుంటూరు శ్రీనివాస్, అనంత రెడ్డి, కొలిపాక వెంకన్న,బైసా రాజశేఖర్, దేశబోయిన రాములు, ఈసంపల్లి చంద్రయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత శ్రామిక వర్గాల ఉద్యమ శిఖరం గద్దర్

## - గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 31మేజర్ న్యూస్): పీడిత శ్రమిక వర్గాల ఉద్యమ శిఖరం ప్రజా యుద్ధనౌక గద్దర్ అని గిరిజన సామాజిక చైతన్యం వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు.శనివారం గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దరన్న 78వ జయంతిని స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా సంఘాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో దోపిడీకి గురి అవుతున్న పీడిత శ్రామిక వర్గాల కోసం తన ఆట పాట గజ్జ గొంగళితో అనేక రాష్ట్రాలు తిరిగి రాజ్యాంగ లొని హక్కుల కోసం చట్టాల అమలు కోసం దోపిడీ లేని సమాజం కోసం, వివక్షత లేని సమాజం కోసం,అణగారిన వర్గాల పక్షాన వేలాదిమంది యువతను చైతన్య పరిచితన తన ప్రజా పోరాటాన్ని తుది శ్వాస వరకు ప్రజలలో తీసుకువెళ్లిన గొప్ప శ్రామిక విప్లవ స్ఫూర్తి దాత గద్దర్ అని కోనియారు, అంతేకాకుండా తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వదిలేసి సమ సమాజ స్థాపన కోసం, నవ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేశాదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భూధ్య నాయక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సామా పాపయ్య,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి,చేపూరి గణేష్, ఇస్లాపురం ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్, లింగంపల్లి గణేష్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రథమ్ ఫౌండేషన్ సువర్ణావకాశం

## - ఉచిత శిక్షణ మరియు ఉపాధి

లింగాలఘణపురం జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఆలేటి కల్పలత తెలిపారు. 18 నుండి 30 ఏళ్ల వయస్సు ఉండి, కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు జనవరి 2, సోమవారం ఉదయం 10:30 గంటలకు చీటూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుంది.శిక్షణ కాలంలో భోజన వసతి, వసతి సౌకర్యాలు మరియు యూనిఫాం పూర్తిగా ఉచితం.శిక్షణ అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందించబడుతుంది.శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయిఈ కార్యక్రమానికి లింగాలఘణపూర్ ఎస్.ఐ బండి శ్రావణ్ కుమార్, చీటూరు సర్పంచ్ బర్ల గణేష్, మరియు ఎం.పి.డి.ఓ కే శివశంకర్ రెడ్డి,పూర్తి సహకారాన్ని అందిస్తున్నట్లు కోఆర్డినేటర్ కల్పలత యువతను ఉద్దేశించి కోరారు.స్థలము : గ్రామం చీటూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం తేదీ: జనవరి 2వ తారీకు సోమవారం ఉ. 10.30 ని,వివరాలు సంప్రదించవలసి నెంబర్ : 7013792979,9014983274, కోలుకొండ, అప్పిరెడ్డి పల్లి, రామచంద్రపురం,కోడూరు, కన్నాయిపల్లి, కుందారం, కిష్టం గూడెం గ్రామ సర్పంచ్ ల సమన్వయంతో చీటూరు వేదికగా ఈ జాబ్ మేళా నిర్వహించబడును.

# పల్లె నుండి ప్రపంచస్థాయికి క్రీడాకారులుగా ఎదగాలి

## - సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



కొడకండ్ల,జనవరి 31మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో క్రీడలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ నాగ శేషాద్రి సూరి అధ్యక్షతన ఎంఇఓ కన్వీనర్ గా మండల స్థాయి క్రీడలు జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రపంచ స్థాయిలో గ్రామీణ ప్రాంతము లోని క్రీడాకారులు రాణించాలనే సంకల్పం తోనే ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని అన్నారు. క్రీడాకారులకు అన్ని రకాలుగా స్తానిక ఎంమ్మెల్యే యశ్వస్విని రెడ్డి సహకారం తో ప్రోత్సహిస్తామని తెలిపారు. గెలుపు ఓటమి ఆటల్లో సహజమని గెలుపును హుందాగా తీసుకోవాలని ఓటమి నీ గెలుపు కు బాటలుగా ఎలా మలచుకోవాలో పి.ఈ. టీ ల నుంచి శిక్షణ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ ను క్రమ శిక్షణ తో నేర్చుకోవాలన్నారు. విజేతలకు దూలం మమత సతీష్ గౌడ్ అధికారులతో కలిసిబహుమతులను అందించారు. కార్యక్రమం లో వీరితో పాటుగా పాకాల సర్పంచ్ తుది అనూష యుగంధర్ రెడ్డి, అని స్కూళ్ల ఉపాధ్యాయులు,క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కొమ్ముల శరత్, చిట్యాల పవన్



ఆత్మకూరు జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండలంలోని ఎం ఎస్ ఆర్ సెంటర్ గుడెప్పాడు లో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ముల శరత్ ,టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు చిట్యాల పవన్. వెంకటయ్య ను శాలువాతో సత్కరించినట్లు తెలిపారు .రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎల్లవేళలా అండదండలుగా ఉంటామని ఏలాంటి సమస్యలైన అదుకుంటానని మాట ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు .

# క్రికెట్ పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహశీల్దార్ నాగరాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జనవరి 31.బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్ తో కలిసి మండల తహశీల్దార్ నాగరాజు క్రీడాకారులతో కలిసి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని,అలాగే సామాజిక సేవా భావాలు అలవడతాయని తెలిపారు.సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి,గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రం, కారుబోతుల రామ్మూర్తి,చల్లా సురేష్,బొమ్మకంటి రాంబాబు,భూకే శ్రీను,స్వరూప, కిషన్,నాగమ్మ,మదన్,బుర్ర దుర్గారావు, రఘుపతి, ప్రశాంత్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





దంతాలపల్లి,జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల బిజెపి అధ్యక్షుడు గుండగాని భరత్, మండల నాయకుడు, పెద్దముప్పారం గ్రామ 12వ వార్డు సభ్యుడు పోలంపల్లి రమణ శర్మ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా పూలమాలతో జిల్లా అధ్యక్షుడిని ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామసుందర్, మండల ఉపాధ్యక్షులు ఉడుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ ఎంపిక ఆటల పోటీలు

## - విజేతలకు బహుమతులు అందజేత





మరిపెడ,జనవరి 31,మేజర్ న్యూస్(సూర్య):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ క్రీడా మైదానంలో శనివారం సీఎం కప్ ఆటల పోటీల ఎంపికలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి చైర్మన్,మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి కన్వీనర్ గా ఉన్నారు. క్రీడాపోటీల్లో భాగంగా అథ్లెటిక్స్,ఖోఖో,కబడ్డీ, వాలీబాల్,కరాటే,చెస్,ఫుట్ బాల్ క్రీడలకు సెలక్షన్స్ నిర్వ హించినట్లు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు,పంచాయతీ కార్యదర్శి రామోజీ తెలిపారు.శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసిక ఆరోగ్యం ఉంటుంది అని చదువులోనైనా,చేసే పనులలోనైనా చురుకుగా ఉంటారని అన్నారు. తదుపరి క్రీడలలో ఎంపికైన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్,సీఎం కప్ మరిపెడ మండల క్రీడల ఇంచార్జ్ రాజకుమారి, సీనియర్ పిడి వంగా రవి, ఇతర పిడీలు రమాదేవి, రాంబాబు,స్వప్న,శ్రీకాంత్, శివ,ఎంపీడీవో ఆఫీస్ రాజా,క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన

## - సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 31. బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ సమక్షంలో శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పావని, ఉప సర్పంచ్ చుంచు మమత,వార్డు సభ్యులు చుంచు అనిల్,చెరుకుపల్లి మనీషా,భదావత్ లాల్య నాయక్, గుగులోత్ అనూష,గుగులోత్ బద్రు నాయక్,బానోత్ సరిత,గ్రామపంచాయతీ స్థల ధాత బానోత్ భావసింగ్ నాయక్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్,మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సీతారాములు,చెరుకుపల్లి రవి,చాట్ల వెంకన్న,చుంచు సాయికిరణ్,బానోత్ మహేష్ నాయక్,గుగులోత్ అమర్ సింగ్ నాయక్,గుగులోత్ మహేష్ నాయక్,గంగవత్ రాంకీ నాయక్, గుగులోత్ వెంకటేష్ నాయక్,మాజీ వార్డు మెంబర్ బాధవత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు సీఎం కప్ క్రీడలు దోహదం చేస్తాయి.

## - సర్పంచ్ శాంతి కిషన్ నాయక్





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జనవరి 31. సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు.గ్రామాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ,మండల,జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవేంద్ర చారి,క్రీడల ఇన్చార్జ్ పిడి అరుణ,రామయ్య,పీడీ వాలు నాయక్, కవిత, రవీందర్,కంకటి నారాయణ,సూర్యనారాయణ,భవాని పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు

- బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ డ్రామా
- సింగరేణి బొగ్గు గనుల అవినీతిని కప్పిపుచ్చుకోడానికి డైవర్షన్ పాలిటిక్స్
- కేసిఆర్‌ను వేధిస్తే తెలంగాణను అగ్నిగోళంగా మారుస్తాం
- బీఆర్ఎస్ నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి



దేవరుప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతొ కాంగ్రెస్ ప్రభుత్వం కేసిఆర్ ను వేధిస్తూ విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నదని ఓయూజేఏసీ నేత, బీఆర్ఎస్ నాయకుడు ఇప్ప పృథ్వీ రెడ్డి అన్నాడు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిపోయిందని, ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసుతో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని ఆయన అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ప్రభుత్వానికి మింగుడుపడడం లేదని, వచ్చే మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక ఫలితాలు వస్తాయనే నిఘా వర్గాల సమాచారం మేరకు బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసుకు తెర తీశాడన్నాడు. కాంగ్రెస్ పాలనలో రెండు సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధి కుంటు పడటమే కాక కాంగ్రెస్ నాయకులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని అయన ఆరోపించారు. నైని బొగ్గు గనుల్లో అక్రమ టెండర్లు, సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్, బట్టి అండ్ కో పాల్పడ్డ విషయాలు తెలంగాణ సమాజం విస్తృతంగా చర్చించుకుంటున్న సందర్భంలో సిట్ పేరుతొ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు అత్యంత చైతన్యవంతులని, వచ్చే అన్ని ఎన్నికల్లో చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని అదఃపాతాళానికి పంపిస్తారని అయన అన్నారు. కేసీఆర్ కు ఏ మాత్రం హాని జరిగినా రాష్ట్రం అగ్నిగోళంగా మారుతుందని, కాంగ్రెస్ నాయకులను ప్రజలు రోడ్లపైన ఉరికించి కొడతారని, ఇప్పటికయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకోసం పాటుపడాలని అన్నారు.

# ఎంపీ బలరాం నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రాంసింగ్



నెల్లికుదురు జనవరి 31 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని బోటిమీదతండా గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన జాటోతురాంసింగ్ శనివారం మహబూబాబాద్ ఎంపీ కార్యాలయంలోఎంపి పోరిక బలరాంనాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరంతండా అభివృద్ధి గురించి చర్చించామని, వారు సానుకూలంగా స్పందించారని అన్నారు.నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైనందుకు తనకు శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,శ్రీ రాజ్య తండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## - శ్రీను పిలుపు



గార్ల, 31 జనవరి సూర్య (మేజర్ న్యూస్) ఫిబ్రవరి 12న, తలపెట్టిన దేశావ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనిసీ ఐ టీ యు జిల్లా నాయకులు, సీ పీ ఎం పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పౌర సరఫరాల గోడం వద్ద ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ.. నేడు తల పెట్టిన దేశ వ్యాప్త సమ్మె సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాల్గొనాలని, కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాప్తసమ్మెకు మద్దత్తు తెలుపుతూ.. ముందస్తు సమ్మె నోటీసును స్థానిక సివిల్ సప్లై గోడం ఆర్ ఐ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి అంబటి వీరాస్వామి, ఇస్తారి, సర్వయ్య, ముత్తయ్య, రమేష్,అంజి, సునీల్, రాము,లక్ష్మి హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# బరిలో ఉన్న ఆశీర్వదించి, గెలిపించండి

- వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తా...
- 2వ వార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి అంబాల గోవర్ధన్..




మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 31మేజర్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో 2వవార్డు జమాండ్లపల్లిలో భారత రాష్ట్ర సమితి పార్టీ బలపరిచిన అభ్యర్దిగా బరిలో ఉన్న ఆశీర్వదించి గెలిపించాలని అంబాల గోవర్ధన్ కోరారు.శనివారం 2వవార్డు జామండ్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సమస్యలు తెలిసిన తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.తన కుటుంబ ఆది నుంచి రాజకీయ కుటుంబమనీ, గ్రామంలో నెలకొన్న సమస్యలను, పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# తిరుపతిలో ఎన్హెచ్ఆర్సి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కు ఘనసన్మానం




నర్సంపేట జనవరి 31, సూర్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి లోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి అతి పెద్ద మహతి కళాక్షేత్రంలో శుక్రవారం జరిగిన శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ట్రస్టు ఆహ్వానం మేరకు శుక్రవారం హాజరైన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ)ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజరాజేశ్వరి దేవి జ్ఞానపీఠం పీఠాధిపతి శ్రీ కోదండ రామాచార్యులు (మూర్తి స్వామి) ఆశీర్వాదిచగా ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) రాష్ట్ర చైర్మన్ టి. సుబ్బారావు, శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ శ్రీపతి నరసింహయ్య లు డ్యాగల శ్రీనివాస్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మానవుడు ఈ విశ్వం మీదకు వచ్చినప్పుడు ఏమీ తేలేదని పోయేటప్పుడు ఏమీ పట్టుకుని పోలేమని కావున మానవ జన్మ సాకారం కోసం ప్రతి ఒక్కరూ మానవ సేవయే మాధవ సేవగా ఏదో ఒక విధంగా సామాజిక సేవా చేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో సామాజిక సేవకులు ఉన్నారని అందులో శ్రీపతి నరసింహయ్య –శశికళ లు ఒకరిని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వార్థం విడనాడి భూమి మీద ఉన్న కొద్ది రోజులు మాత్రం నిస్వార్థంతో ఏదో ఒక సామాజిక కార్యక్రమంల్లో పాల్గొని జీవితం ధన్యం చేసుకోవాలి అని అన్నారు. నరసింహయ్య – సతీమణి శశికళ కలిసి శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజల కోసం నిత్యం అన్న సంతర్పణ తో పాటు మరెన్నో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పించడం అదే విధంగా మూగ జీవాల సంరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కానీ ఇలా సామాజిక సేవా దృక్పథంతో ముందుకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ కొనియాడారు. ఇలాగే ప్రతి ఒక్కరూ ఎవరికి తోచిన విధంగా వారు స్వార్థంతో కాకుండా నిస్వార్థంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కొరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల నుండి వచ్చిన సామాజిక సేవలు అందించిన సేవకులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ టి. సుబ్బారావు తెలంగాణ స్టేట్ మహిళా వైస్ చైర్మన్ పి.వి సౌమ్య, జిహెచ్ఎంసి ఎక్సిక్యూటివ్ మెంబర్ భానుప్రసాద్ రెడ్డి, హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్, ములుగు జిల్లా ఇంచార్జ్ యెట్టి శేఖర్, నర్సంపేట మండల కౌన్సిల్ మెంబర్ మారపాక రమేష్ లతో పాటు ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) సభ్యులు, శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన అధికారిపై చర్య తీసుకోవాలి



గూడూరు జనవరి 31 మేజర్ న్యూస్( సూర్య): కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురిచేసిన గూడూరు జిపిఓపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వాంకుడోత్ శ్రీనివాస్ శనివారం జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వినతి పత్రా న్ని అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నేను ఈనెల 28తారీకు నా సొంత పొలంలో ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు మట్టి పోసి సదును చేయగా అదే రోజు రాత్రి 9 గంటలకు జిపిఓ ను అంటూ ఒక నెంబర్ నుండి ఫోన్ చేసి నా కులం పేరుతో నన్ను నానా బూతులు తిడుతూ ఎక్కడ ఉన్నావు నీ పొలం దగ్గరికి రా అంటూ నన్ను బెదిరింపులకు గురి చేశారు నేను అక్కడికి వెళ్లేసరికి అక్కడ ఉన్న వ్యక్తులు మద్యం సేవించి మద్యం మత్తులో నన్ను నానా బూతులు పెట్టి నాపై దౌర్జన్యం చేశారు ఈ విషయంపై వారిపై పోలీస్ స్టేషన్లో నేను ఫిర్యాదు చేసిన పోలీసు వారు పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు పైగా నాపైనే కేసు నమోదు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నన్ను కులం పేరుతో దూషించిన అబ్బాస్ రాము భరత్ పై ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం చర్య తీసుకోవాలని ఆయన కోరారు

## నాలుగవ రోజూ తగ్గేదే లేదు అన్నట్లు భక్తులు ఆగ్రంపహాడ్ జాతరలో

- జాతరకు లక్షలాది మంది భక్తులు
- నాలుగో రోజూ తగ్గేదే లేదు అన్నట్లుగా పోటెత్తుతున్న భక్తజనం
- మేడారం వెళ్లి వచ్చిన భక్తులు కూడా ఆగ్రంపహాడ్ జాతరకు నిండైన పూలకాలతో హోరెత్తిన మినీ మేడారం
- తల్లుల జన్మస్థలం కావడంతో పెరుగుతున్న భక్తజనం



ఆత్మకూరు జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): సమ్మక్క జన్మస్థలమైన ఆగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జనంతో కిక్కిరిసిపోయింది శనివారం నాలుగవ రోజు కూడా భక్తులు తగ్గేదే లేదు అన్నట్లుగా భక్తుల తాకిడి పెరుగుతూనే ఉంది తండోపతండాలుగా పెరిగుతుంది. భక్తులు బస్సులు ,కారులు ,ఆటోలు ,ద్విచక్ర వాహనాలు ,ట్రాక్టర్లు ,ఎడ్లబండ్లలో తల్లుల చెంతకు చేరుకొని ఎదురుకోళ్లతో భక్తులకు స్వాగతం పలుకుతున్నారు. నిలువెత్తు బంగారంతో ఒడిబియ్యంతో పిల్లాపాపలతో తరలివస్తున్నారు .స్థానిక అధికారులు తహసిల్దార్ ఎన్ . జగన్మోహన్ రెడ్డి, జాతర ఈవో అద్దంకి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి ,జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, జాతర డైరెక్టర్లు కాడబోయిన రాజ్ కుమార్ (బీరయ్య), సర్పంచులు ముద్దం సాంబయ్య, పోలీసు బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు.

## అంగన్వాడీల్లో పోషకాహారం..!

### - సర్పంచ్ శాంతి కిషన్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 31.బయ్యారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రంలో వార్షిక సమావేశానికి బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు తాజా కూరగాయలు,ఆకు కూరలతో కూడిన పోషకాహారం ఇవ్వనున్నారన్నారు.అందుకోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అంగన్వాడీ కేంద్రాలలకు వచ్చే గర్భి ణులు,బాలింతలు, మూడేళ్ల పైబడిన ప్రీస్కూల్ పిల్లలకు సెంటర్లోనే బియ్యం, పప్పు కూరగాయలతో వండిన పోషకాహారం ఇవ్వనున్నారని తెలిపారు.వీటితో పాటు రోజుకు 200 మిల్లీ లీటర్ల పాలు,ఒక గుడ్డు చొప్పున ఇవ్వనున్నారు.ఈ సదుపాయాలు బాలింతలు ఉపయోగించుకోవాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాల విషయంలో అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు.

## సీనియర్ భవన కార్మికుడు ముచ్చనపల్లి బాల నర్సయ్య మృతి

### - ఘనంగా నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు కళాకారులు మరియు ప్రజాసంఘల నాయకులు



బచ్చన్నపేట జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుడు సీనియర్ మేస్త్రి ముచ్చనపల్లి బాల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు గ్రామ పెద్ద మనుషులు మరియు కళాకారులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పార్థువదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కన్నీటిపర్వతానికి లోనయ్యారు.

## కన్వర్షన్ పెన్షన్ డబ్బులు అందజేసిన సర్పంచ్ దాసరి రమేష్



ఖానాపురం జనవరి 31,సూర్య (మేజర్ న్యూస్) ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బోడ హట్య వృద్ధాప్య పెన్షన్ పొందుతూ మృతి చెందగా. మృతుడి మరణానంతరం అతని భార్య బోడ లక్ష్మి కి నూతన ఓ ఏపీ డిసీజ్డ్ పౌజ్ కన్వర్షన్ పెన్షన్ డబ్బులు రూ.2016లను ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, జూనియర్ అసిస్టెంట్ రాములు వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ పోస్ట్ మాస్టర్ అఫ్రోజ్ గ్రామస్తులు నూనెల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



దంతాలపల్లి, జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన గుండ్ల పద్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా,బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకుడు గౌతం రెడ్డి పరామర్శించారు.పద్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులు ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట సమ్మయ్య ,పూజారి జనార్ధన్ ఉన్నారు.

# బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే పాత కేసుల కుట్ర

- "కాంగ్రెస్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ విచారణ
- అంతా ఒక పొలిటికల్ డ్రామా!"
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీట్ల ఉపేందర్ రెడ్డి ధ్వజం



లింగాలఘణపూర్ జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య) : ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసిఆర్ ను వేధిస్తూ విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి అన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిపోయిందని, ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసుతో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని ఆయన అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ప్రభుత్వానికి మింగుడుపడడం లేదని, వచ్చే మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక ఫలితాలు వస్తాయనే నిఘా వర్గాల సమాచారం మేరకు బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలని రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసుకు తెర తీశాడన్నాడు. కాంగ్రెస్ పాలనలో రెండు సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధి కుంటు పడటమే కాక కాంగ్రెస్ నాయకులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. నైని బొగ్గు గనుల్లో అక్రమ టెండర్లు, సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్, బట్టి అండ్ కో పాల్పడ్డ విషయాలు తెలంగాణ సమాజం విస్తృతంగా చర్చించుకుంటున్న సందర్భంలో సిట్ పేరుతో డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు అత్యంత చైతన్యవంతులని, వచ్చే అన్ని ఎన్నికల్లో చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని అదఃపాతాళానికి పంపిస్తారని ఆయన అన్నారు. కేసీఆర్ కు ఏ మాత్రం హాని జరిగినా రాష్ట్రం అగ్నిగోళంగా మారుతుందని, కాంగ్రెస్ నాయకులను ప్రజలు రోడ్లపైన ఉరికించి కొడతారని, ఇప్పటికయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకోసం పాటుపడాలని అన్నారు.

# జనం నుండి వనంలోకి వెళ్లిన తల్లులు

- ముగిసిన చింతలగట్టు మినీ మేడారం జాతర
- చివరి రోజు వేలాదిమంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు





గూడూరు,జనవరి31 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల శివారు చింతలగట్టు సమ్మక్క-సారాలమ్మ మహా జాతర నాలుగు రోజుల నుండి అత్యంత వైభవంగా జరిగింది. నాలుగు రోజులలో 20 లక్షల మంది మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు కూడా వేలాది మంది భక్తులు వచ్చి వనదేవతలను డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ శివసత్తులు పూనకాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. చింతల గట్టు వట్టి వాగు జాతర చివరి రోజైన శనివారం వనదేవతలను వన ప్రవేశం చేస్తారు. మచ్చర్ల శివారు కొమురం భీం నగర్ కు గోవిందరాజును, జగన్నాయకులగూడెం కు పగిడిద్ద రాజును, కొత్తగూడెం మండలం గోపాలపురం కు నాగులమ్మను, బయ్యారం మండలం గురిమిళ్ళకు జంపన్న ను,మట్టేవాడకు సారాలమ్మను,సూర్యుని గుట్టకు సమ్మక్కను, తల్లులు(వనం)లోకి ప్రవేశిస్తారు. ఈ సమయంలో ఆదివాసులు దారం సిద్ధంతో పూజారుల కమిటీ ఆధ్వర్యంలోబరిణేలను వస్తువులను భక్తిశ్రద్ధలతో తిరిగి అడవికి తరలిస్తారు. వన ప్రవేశం చివరి ఘట్టం నాలుగు రోజుల జాతర ముగిసిన తరువాత( సాధారణంగా శనివారం) సమ్మక్క సారాలమ్మలో వనంలోకి వెళ్తారు. ఆదివాసులు పూజారులు పూజా కార్యక్రమాలు సూరిని ఉట్టపై రహస్య పూజలు నిర్వహించి, కుంకుమ భరణిలు మరియు వస్తువులు తీసుకువస్తారు. తిరుగు ప్రయాణం చింతల గట్టు గద్దె నుంచి తల్లులు వనంలోకి తిరిగి వెళ్లే ప్రక్రియ అత్యంత వేడుకగా భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. ఆదివాసులు సంప్రదాయ రీతిలో ఈ ప్రయాణాన్ని జరుపుతారు. ఈ వన ప్రవేశంతో చింతలగట్టు వట్టి వాగు జాతర ముగియనుంది. ఒక్క సారక్క వారి అడవిలోకి వెళ్లడం అంటే వారు నిత్యం ప్రజలను అడవిని కాపాడే దేవతలుగా నిలిచిపోవడమని గిరిజన సంప్రదాయాలను వారి శక్తిని సూచిస్తుంది.



# జనం నుంచి వనంలోకి సమ్మక్కసారలమ్మలు

- బలిహరణంతో వన ప్రవేశం గావించిన పూజారులు
- చివరి రోజున పోటెత్తిన భక్తజనం



ఆత్మకూరు జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): రెండో మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. భక్తజన సందోహం మధ్య పూజారులు సంప్రదాయ రీతిలో సమ్మక్క సారలమ్మలకు బలిహరణ గావించి వన ప్రవేశం చేయించారు. డప్పు చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో అమ్మవార్ల వన ప్రవేశం ఘనంగా జరిగింది. వన ప్రవేశం తంతును తిలకించేందుకు జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అమ్మవార్లకు పలిపలి దండాలతో, మొక్కులు చెల్లిస్తూ భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. మూడు రోజుల పాటు అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు చివరి రోజైన శనివారం తండోపతండాలుగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటివరకు సుమారు 10 లక్షల మంది భక్తులు జాతరకు హాజరయ్యారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం కూడా భక్తులు దర్శనానికి వచ్చే అవకాశం ఉండటంతో హుండీలను తరలించకుండా గద్దెల వద్దనే ఉంచాలని అధికారులు నిర్ణయించారు.జాతరను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు, విధుల్లో పాల్గొన్న సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు ఎండోమెంట్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ పై ప్రభుత్వ వేధింపులకు నిరసన

- నల్లబెల్లిలో బీఆర్ఎస్ భారీ ధర్నా
- కాంగ్రెస్ తీరుకు నిరసనగా ప్రజలు తరలిరావాలని పిలుపు
- బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి



నర్సంపేట జనవరి 31, సూర్య (మేజర్ న్యూస్) : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ (సిట్) విచారణల పేరుతో చేపడుతున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ 01 ఉదయం 11:00 గంటలకు నల్లబెల్లి మండల కేంద్రంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నల్లబెల్లి మండల కేంద్రంలోని రాజన్న హోటల్ సమీపంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని కోరారు.ఈ సందర్భంగా డా. బానోతు సారంగపాణి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లపాటు అభివృద్ధి పథంలో నడిపించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ పై అక్రమ కేసులు, విచారణల పేరుతో వేధింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ప్రజల తీర్పును గౌరవించి పాలన చేయాల్సింది పోయి, కేవలం రాజకీయ ప్రతీకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుట్రలకు తెరలేపింది. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడవు." ఈ నిరసన కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# నేటి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- అక్రమ కేసులన్నీ చేదిస్తాం
- కాంగ్రెస్ తప్పుడు పనులన్నీ వెలికి తీస్తాం..
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీచేడంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నేడు దేవరుప్పుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి తెలిపారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై పల్లా సుందర్ రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రిపూట వచ్చి కేసిఆర్ ఇంటి గేటుకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం అంటూ సంచలన విమర్శలు గుప్పించారు. 65 ఏళ్ల దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దనే విచారించాలన్న రూల్ కూడా అతిక్రమిస్తున్నారని అన్నారు. అసలు మీ పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? లేక మీచేతిలో కీలుబొమ్మల్లా ఇట్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా?. చట్టం మీద, న్యాయం మీద, ధర్మం మీద మీకు గౌరవం లేకపోవచ్చు, కానీ మాకు వాటిమీద పూర్తి విశ్వాసం ఉన్నది. ఈ అక్రమ కేసులన్నీ చేధిస్తాం. మీ ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతాం. మీరెన్ని వేధింపులకు పాల్పడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారు. తప్పకుండా సమయం వచ్చినప్పుడు మీకు ప్రజాక్షేత్రంలోనే వారు బుద్ధిచెబుతారని పల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ దేవరుప్పుల మండల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పార్టీ అభిమానులు నేడు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించిన తొగరు చెన్నారెడ్డి



చెన్నారావుపేట జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య..ఇటీవల జల్లి గ్రామానికి చెందిన శ్రీ కాసాని రాజు కుటుంబ కారణాలతో మనస్థాపానికి గురై మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తొగరు చెన్నారెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నూనె స్వామి, మంద శంకర్, ఆకుల మహేష్, వల్లాజి మహేందర్, పిల్లల వీరన్న, పులి చేరు నరేష్, నల్లగుంట్ల శ్రీను, కాసాని రమేష్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దేన రమేష్



చెన్నారావుపేట జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే ప్రభాకర్ మరణించగా చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ వారి భౌతికకాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,వార్డు మెంబెర్స్ పోతరాజు రాజు,అన్నెబోయిన రమేష్,పురం మల్లయ్య,నందికొండ దేవేందర్ రెడ్డి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కర్రే రమేష్,కీసరి రమేష్,కోరే అశోక్,కోరే రవి,కోరే బక్కులు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక..



కేసముద్రం, జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం హను మంతరావు నగర్ కాలనీ 5వ వార్డుకు సంబంధిం చిన పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా,ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. చేరిన వారిలో రావిళ్ళ మహేష్,బోనగిరి శ్రీకాంత్, బోనగిరి రాజశేఖర్, సంతోష్, నీరుటి రంజిత్, కొమ్ము గణేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , పాయిరాల ప్రభాకర్, లాకావత్ బాలు నాయక్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ డైరీ ప్రచురణ ప్రత్యేక ఆకర్షణ
- మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అసోసియేట్ అధ్యక్షులు ఎండి రఫీ



గూడూరు జనవరి 31 మేజర్ న్యూస్ (సూర్య): ములుగు జిల్లాలో, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడిందని మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అసోసియేట్ అధ్యక్షులు ఎండి రఫీ అన్నారు . ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా చే రూపొందించిన డైరీ ప్రచురణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సేవలను ప్రతిబింబించే విధంగా రూపొందించిన డైరీని విడుదల చేసి, ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, పరస్పర సమన్వయం పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి ఇది ఉపయుక్తంగా ఉంటుందని సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి శ్యామ్ అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, కోశాధికారి సహదేవ్ ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు ప్రసాద్ ,అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి నరేశ్ సహా రాష్ట్ర, జిల్లా స్థాయి ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో వక్తలు పాల్గొని వారు మాట్లాడుతూ, మెడారం జాతర వంటి విశిష్ట వేడుకల సమయంలో ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని వివరించారు. డైరీ ప్రచురణ ఈ దిశగా సమాచార మార్పిడికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారని అన్నారు.

# అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

కేసముద్రం,జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన గడ్డం ముత్తయ్య అనేవృద్ధుడు అనారోగ్యం తో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. శనివారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటున్న వృద్ధుడు మృతుడు ముత్తయ్య గత కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడు తూ ఉండేవాడు. ఏ పని చేయకుండా ఇంట్లోనే ఉండేవాడు. అట్టి మానసిక భాదను ను భరించలేక శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేనిది చూసి తన ఇంటి వెనకాల గల రేకులతో ఏర్పాటు చేసుకున్న బాత్రూంలో ఇనుప పైపుకి వైరు తాడుతో ఉరివేసు కొని మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. మృతుని భార్య గడ్డం ముత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు.

# చట్టాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



తరిగొప్పుల జనవరి 31 మేజర్ న్యూస్ సూర్య : చట్టాల పైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తరిగొప్పుల రెవెన్యూ అధికారులు అన్నారు శనివారం రోజున మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని పౌరులు సమాజంలో జరుగుతున్న విషయాలను అవగాహన కలిగి ఉండాలని శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారలమ్మలను దర్శించుకున్న చల్లా



ఆత్మకూరు జనవరి 31, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతరలి సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను కుటుంబసమేతంగా దర్శించుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,ఉండాలని దీవించండి అని అమ్మవార్లను మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.